# నకిరేకల్‌లో ఎగిరేది గులాబీ జెండే..

## ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, నకిరేకల్‌లో ఇంటింటి ప్రచారం



నార్కట్‌పల్లి : ప్రచారంలో భాగంగా మటన్ కొడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి నవంబర్ 19 : ఎవ్వరెన్ని కుట్రలు పన్నినా నకిరేకల్‌లో ఎగిరేది గులాబీ జెండానని నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ 10, 11 వ వార్డుల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ దిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతామన్నారు. నార్కట్‌పల్లి పట్టణం త్వరలో మోడల్ సిటీగా తయారవుతుందని రూ. 16 కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. మండలంలో ఇప్పటివరకు రోడ్లు పూర్తి చేశామన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీ అన్ని గ్రామాల్లో పూర్తయ్యాయన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తవుతుందని లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు దోసపాటి విష్ణు, కన్నెబోయిన సైదులు, దుబ్బాక శ్రీధర్, పసునూరి శ్రీనివాస్, మేడబోయిన శ్రీనివాస్, పుల్లెంల మహేశ్, చాంద్‌పాషా, బొబ్బలి మల్లేశ్, యాదగిరి, శ్రావణ్, కార్తీక్, దుబ్బ రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

కేతేపల్లి, నవంబర్ 19 : బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా మండలంలోని బొప్పారం గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాంచాని లింగయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు రామచంద్రయ్యయాదవ్, డి.సైదిరెడ్డి పాల్గొన్నారు.



రామన్నపేట: లక్ష్మాపురంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ ప్రకాశ్, బీఆర్‌ఎస్ నాయకులు

### చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో సర్పంచ్ ఉప్పు ప్రకాశ్, బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్ ప్రజలు అభివృద్ధి స వివరించా మరోమారు కారుగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో చిరుమర్తి లింగయ్యను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, ఉపసర్పంచ్ బత్తిని మహేశ్, చిత్రకంటి స్వామి, కొండల్‌రెడ్డి, కోయగూరి వెంకటేశం, వీరస్వామి, సత్యనారాయణ, అనంతచారి పాల్గొన్నారు.

### నాన్నను మరోసారి దీవించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి కూతురు మానస

నకిరేకల్: నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కుమార్తె చిరుమర్తి మానస కోరారు. నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఆమె ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో నకిరేకల్ పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను తెలియజేస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, చౌగోని సైదులు రాములమ్మ, పోతుల రవీందర్, మట్టిపల్లి వీరు, చింత స్వాతి శివమూర్తి, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి ఉన్నారు.



నకిరేకల్ : బట్టలు కుడుతూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి కుమార్తె మానస

# నల్లగొండలో బీఆర్‌ఎస్‌దే విజయం

తిప్పర్తి, నవంబర్ 19 : నల్లగొండ గడ్డపై రెండోసారి బీఆర్‌ఎస్ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ నాయకుడు దాసరి జానయ్య అన్నారు. మండలంలోని జంగారెడ్డి గూడెం గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలు ఎంతగానో అభివృద్ధిని సాధించుకున్నామన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### అన్నెపర్తిలో ..

నల్లగొండ రూరల్ : మండలంలోని అన్నెపర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ భూపాల్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ అన్నెపర్తి గ్రామంలో ఐదేండ్ల కాలంలో రూ. కోటికి పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఏస్ శ్రేణులు పోగాకు ఘట్టయ్య, కమ్మపాటి వెంకన్న, సాధిక్ అలీ, వంటెల నర్సింహ, బొగరి కృష్ణ, బాకి నాగయ్య, సైదులు, రామచంద్రు, రవి, వెంకటచారి, అంతయ్య, బుర్ర సైదులు, శంకర్, మేకల ఘట్టయ్య పాల్గొన్నారు.

### దర్వేశిపురంలో పూజలు

నల్లగొండ సిటీ : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రెండో సారి భారీ మెజార్టీతో గెలవాలని బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల శాఖ ఆధ్వర్యంలో దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు పెరిక వెంకన్న మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య, దర్వేశిపురం గ్రామశాఖ అధ్యక్షుడు ఆరే కంటి నర్సింహ, కొండ యాదగిరి, కొ ండ గణేశ్, చెరుకుపల్లి రవి, కందుల ప్రవీణ్, దుబ్బ నాగరాజు ఉన్నారు.



నల్లగొండ రూరల్: అన్నెపర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అరవింద్‌రెడ్డి , బీఆర్‌ఎస్ శ్రేణులు



తిప్పర్తి: జంగారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, నవంబర్ 19: కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని అడ్లూర్, జాలోనిగూడెం, తిరుమల రాయినిగూడెం గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించాలంటే మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో చేపట్టిన కొత్త పథకాలను అమలు చేస్తామన్నారు.





శాలిగౌరారం : అడ్లూర్‌లో బీఆర్‌ఎస్ జెండా తో కారు గుర్తుకే ఓటు అంటూ నినదిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

### విజన్ ఉన్న నాయకుడు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కిషన్‌రెడ్డి

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విజన్ ఉన్న నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని జాలోనిగూడెం, తిరుమలరాయి నిగూడెంలో పాల్గొని ప్రచారం చేశారు.

### అడుగడుగునా ఘన స్వాగతం..

మండలంలోని అడ్లూర్, జాలోనిగూడెం, తిరుమలరాయినిగూడెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పలికారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్టా లక్ష్మి వెంకట్‌రెడ్డి, తాళ్లూరి మురళి, మామిడి సర్వయ్య, మహేందర్ రెడ్డి, నూక సత్తయ్యయాదవ్, కంబాలపల్లి కృష్ణ, గంట శంకర్, శేఖర్‌బాబు, కొన్‌రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కొత్త శంకర్‌రెడ్డి, బోడ నర్స య్య, గౌర వీరయ్య, జహంగీర్, ఎంపీటీసీ జోగు సైదమ్మ, పాల్గొన్నారు.



అడ్లూర్‌లో బ్యాండ్ వాయిస్తున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్ తనయుడు మహిత్



శాలిగౌరారం : అడ్లూర్ రోడ్ షోకు హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## ఆంగ్ల విద్య బలోపేతం చేయడమే లక్ష్యం

- వీల్ టు కెన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్

రామగిరి, నవంబర్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్య బలోపేతం చేసి విద్యార్థులు ధారళంగా మాట్లాడడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు వీల్ టు కెన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ తెలిపారు. నల్లగొండ జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజులుగా ఆంగ్ల భాష బోధన తరగతులపై ఆన్‌లైన్‌లో శిక్షణ అందించారు. శిక్షణలో భాగస్వామ్యమైన 600 మంది ఉపాధ్యాయులకు ఆదివారం నల్లగొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ముఖాముఖి శిక్షణ సందేహాలు నివృత్తి చేసేలా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పరిశోధన విద్యా సంస్థ సహకారంతో శిక్షణ ఇచ్చామని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలోఆంగ్ల విద్య నందించాలనే సంకల్పంతోనే ఉపాధ్యాయులకు ఉచితంగా శిక్షణ ఇచ్చామన్నారు. తనకు సహకరించిన ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, డీఈఓకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య, ఉపాధ్యాయులు బక్కా శ్రీనివాసాచారి, పగిళ్ల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న రామేశ్వర్‌గౌడ్, హాజరైన ఉపాధ్యాయులు